జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 10 | ఆగస్టు | 2025 | పేజీలు: 10

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం
రూ.76 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్
2



### రాఖీ పండుగ అంటే సోదరీ సోదరుల మధ్య
# అనుబంధానికి ప్రతీక
### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రాఖీ కట్టిన శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి





**రాజేంద్రనగర్,ఆగష్టు 09 (ప్రజా జ్యోతి):** రాఖీ పండుగ అంటే సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతిక అను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రాఖీ పండుగ సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆయనకు శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి రాఖీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

### ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో
# రాఖీ వేడుకలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి):** రాఖీపౌర్ణమి పండుగ వేడుకల సందర్భంగా మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి బోయినపల్లిలోని ఆయన ఇంట్లో రాఖీపౌర్ణమి వేడుకల పండుగ సందడి శనివారం ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకున్నారు.మల్లారెడ్డి అక్కచెల్లెల్లు నాగమణి,కళావతి,ప్రమీల లు ఆయన నివాసానికి వేకువజామునే చేరుకొని ఆయనతో పాటు ..మిగతా 2లో






### అన్న చెల్లెలు అనుబంధానికి రాఖీ పండగ ప్రతీక
ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్
2

### సికింద్రాబాద్ ఎమ్మెల్యే నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 9 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ మోండా మార్కెట్ లోని టకార బస్తీలో సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ నివాసంలో శనివారం రక్షా బంధన్ వేడుకలు కోలాహలంగా నిర్వహించారు. ఎమ్మెల్యే సోదరీమణి శకుంతలతో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళా నేతలు ఆయనకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.సోదర సోదరీమణుల సౌభాతృత్వానికి రక్షా బంధన్ వేడుకలు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## మంత్రి సీతక్కచే రాఖీ కట్టించుకొని ఆశీర్వాదం తీసుకున్న ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్క ని ప్రజా భవన్ లో రాఖీ పండుగ సందర్భంగా ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాఖి కట్టించుకుని అక్క దగ్గర ఆశీర్వాదం తీసుకున్న బోయపల్లి రాఘవేందర్ రెడ్డి

## రాఖీ పండుగ అంటే సోదరీ సోదరుల మధ్య అనుబంధానికి ప్రతీక



**మొదటి పేజీ తరువాయి...**
మాట్లాడుతూ రాఖీ పండుగ అన్నాచెల్లెళ్లకు అక్క తమ్ముళ్లకు ఎంతో పవిత్రమైన పండగ అన్నారు. ఈ రాఖీ పండుగ రోజు సోదరీమణులు సోదరులకు రాఖీ కట్టి సుఖ సంతోషాలతో ఉండాలని దీవిస్తారన్నారు. ఇలాంటి పండగ రోజు సోదరీమణులతో రాఖీ కట్టించుకోవడం కూడా ఎంతో అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళలకు పెద్దపీట వేసింది అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీ లేని రుణాలు, 500 కి గ్యాస్ సిలిండర్, మహిళల పేరిట రేషన్ కార్డులు, ఇందిర ఇండ్లు ఇలాంటి పథకాలు తీసుకువచ్చి మహిళలు ప్రోత్సహించింది అన్నారు.

## ఎమ్మెల్యే మల్లారెడ్డి నివాసంలో రాఖీ వేడుకలు



**మొదటి పేజీ తరువాయి...**
నర్సింహా రెడ్డి,గోపాల్ రెడ్డి లకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రతి సంవత్సరం అక్కచెల్లెలు ఇంటికి వచ్చి రాఖీ వేడుకల్లో పాల్గొంటుండం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని,తోటి తోబుట్టువులు రాఖి పండుగ సందర్భంగా మన ఇంటికి వచ్చి మనల్ని ఆశీర్వదిస్తే మనకు ఎంతో సుఖ సంతోషాలు దక్కుతాయని అన్నారు.మన ఎదుగుదలకు తల్లిదండ్రులతో పాటు అక్క చెల్లెల్లు ఆశీర్వదించినట్లయితే మేలు జరుగుతుందని అన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### రూ.76 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్

**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మొత్తం 205 మంది లబ్ధిదారులకు, రూ.76,00,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని, ప్రజలు ఎలాంటి కష్టాల్లో ఉన్నా, ప్రభుత్వం ఎప్పుడూ వారి పక్కనే ఉంటుందని, అనారోగ్యం బారిన పడి ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటున్న పేదలు అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశ్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే కి, సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

# అన్న చెల్లెలు అనుబంధానికి రాఖీ పండగ ప్రతీక

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు రాఖీ కట్టిన మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్





**రాజేంద్రనగర్, ఆగష్టు 09 (ప్రజా జ్యోతి):** అన్న చెల్లెలు అనుబంధానికి రాఖీ పండగ ప్రతిక అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.

రాఖి పౌర్ణమి సందర్భంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో ఆయనను కలిసి శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్వీరాజ్ రాఖీ కట్టారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాఖీ పండగ అంటేనే ఆడపడుచులకు పెద్ద పండుగ అన్నారు. అన్నా చెల్లెలు ఎంత దూరం ఉన్నా రాఖీ పండుగ రోజు అన్న ఇంటికి చెల్లెలు వచ్చి రాఖీ కట్టి అన్న సుఖంగా ఉండాలని ఆశీర్వదిస్తుందన్నారు. ఇలాంటి ఆనవాయితీ కొన్ని వందల సంవత్సరాల నుంచి కొనసాగుతుందన్నారు. ఇలాంటి రాఖీ పండుగ రోజు చెల్లెళ్లతో అక్కలతో రాఖీ కట్టించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. ప్రతి ఒక్కరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు, రాఖీ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాను తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మహిళల పేరిట అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి మహిళను ప్రోత్సహించింది అన్నారు. ఈ కార్యక్రమంలో నీరటి రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సవాలతో రాఖీ పౌర్ణమి వేడుకలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** రాఖీ పండగతో అక్కాచెల్లెళ్లు,అన్నాతమ్ముల మధ్య అనుబంధాలు,ప్రేమానురాగాలు మరింత పెరుగుతాయని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు.న్యూ బోయినపల్లి న్యూసిటీ కాలనిలోని ఆయన నివాసంలో రాఖీపండుగ ఆనందోత్సవాల నడుమ ఘనంగా జరుపుకున్నారు.పండుగ సందర్భంగా ఆయన సోదరీమణులు సరోజ,సక్కుబాయి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి ఆయురారోగ్యాలు ,అష్టఐశ్వర్యాలతో విరాజిల్లాలని దీవించారు .అదేవిధంగా కంటోన్మెంట్ కు చెందిన రిసోర్స్ పర్సన్స్ లు కూడా రాఖీలు కట్టి ఆయనకు మిఠాయిలు తినిపించి వారి అభిమానం చాటు కున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సోదర భావంతో తనకు రాఖీలు కట్టిన ఆర్పిలకు ఎప్పుడు ఇలాంటి అవసరం వచ్చినా తోడుగా ఉంటానని వారికి బరోసా ఇచ్చారు.

**ఘనంగా అంతర్జాతీయ సాంస్కృతిక భాషా దినోత్సవం.**

న్యూ బోయినపల్లి ఓల్డ్ ఎయిర్ పోర్టులోని తిరుమల తిరుపతి వేదాంతి వర్ధిని సంస్కృత కళాశాలలో,పాఠశాలలో అంతర్జాతీయ సాంస్కృతిక భాషాదినోత్సవ వేడుకలు నిర్వహించారు.శ్రావణ నక్షత్రం రాఖీ పండుగ హయగ్రీవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బానోతు సురేందర్ నాయక్,జి కిషన్,పి పవన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాలలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు

**చిన్నారులచే రాఖీలు కట్టించుకున్న నాయకులు**

**మీ అందరికీ మేము రక్షణ వలయంగా ఉంటాం**

**మిట్టబాస్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు**



**తాండూర్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి :-**

తాండూర్ మండలం మిట్టబాస్పల్లి రోడ్డు మార్గంలో గల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో శనివారం రోజు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అక్కడి విద్యార్థుల కళ్లలో ఆనందాల హరి విల్లు విరబూసేలా కాంగ్రెస్ నాయకులు రాఖీలు కట్టించుకుని మీ అందరికీ మేము రక్షణ వలయంగా ఉంటామని అభయమిచ్చారు. ఎంతో ప్రఖ్యాతిగాంచిన రాఖీ పౌర్ణమి నాడు విద్యార్థినిలతో కలిసి ఘనంగా రాఖీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలను ప్రస్తావించిన కాంగ్రెస్ నాయకులు మీ అందరిని కూడ ఆడపడుచులుగా భావిస్తామని చెప్పారు. రాఖీ పౌర్ణమి సంబరాలలో యూత్ కాంగ్రెస్ తాండూర్ మండల మాజీ ప్రెసిడెంట్ కె జగదీష్, జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ గౌడ్, మల్కాపూర్ శైలు, వైస్ ప్రెసిడెంట్ మల్కాపూర్ కురువ ఆనంద్, గణాపురం శివ, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు పలువురు నాయకులు పాల్గొన్నారు.





# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ

**మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**ఆయన నివాసానికి వెళ్లి రాఖీలు కట్టిన సోదరీమణులు**





**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 09(ప్రజా జ్యోతి):**

సోదర సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ పండుగ అని వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకుని శనివారం బిఆర్ఎస్ పార్టీ మహిళా నేతలు, పార్టీ కుటుంబ సభ్యులు తో పాటు బ్రహ్మ కుమారీస్ .. మెతుకు ఆనంద్ నివాసానికి చేరుకొని ఆయనకు రాఖీలు కట్టి అందరు రాఖి పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది. డాక్టర్ మెతుకు ఆనంద్ కి ఆయన నివాసంలో సోదరీమణులు అనంతమ్మ, సత్యమ్మ లు రాఖీలు కట్టగా తన కుమారుడు వైభవ్ ఆనంద్ కు కూతురు వినూత్న ఆనంద్ రాఖి కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోమిన్ పేట మండలంలో ఘనంగా రక్షాబంధన్



**మోమిన్ పెట్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల మధ్య అను బంధాన్ని పెంచేది శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని మో మిన్ పేట్ మండలం లో ఘనంగా రక్షాబంధన్ నిర్వహించుకున్నారు శనివారం పండగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు అక్క చెల్లెలు వెళ్లి అన్నదమ్ములకు రాఖీలను కట్టారు. శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి రోజున రక్షాబంధన్ ను జరుపుకోవడం, ఆనవాయితీగా వస్తుందన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి సోదరీమణులు వచ్చి అన్నా , తమ్ముళ్లకు, రాఖీలను కట్టి నేను నీకు రక్షగా ఉంటాను , కష్టసుఖాల్లో, కాపాడతానని మాట ఇస్తారు ఈ రాఖీ పండుగ జరుపుకోవడం పూర్వకాలం , నుండి రక్షాబంధన్ (, రాఖీ పౌర్ణమి,)ఆనవాయితీగా వస్తుందన్నారు.

## ఘనంగా రాఖీ పౌర్ణమి



**మోమిన్ పేట్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి** మో మిన్ పేట్ మండలం లో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరిగాయి అన్న, చెల్లెలు మరియు అక్క, తమ్ముళ్ల మధ్య ప్రేమకు మరియు నమ్మకానికి ప్రతీక అయినటువంటి రక్షాబంధన్ సందర్భంగా తమ సోదరుడికి రాఖీ కట్టిన చిన్నారులు.

## అన్నా చెల్లెళఅనుబంధాలకు గుర్తుగారక్షాబంధన్



**బషీరాబాద్ ఆగస్టు09 ప్రజా జ్యోతి** అనురాగం, అనుబంధం ఆత్మవిశ్వాసం,అన్నీ సమపాళ్లలో కలిసిన బంధమే రక్తసంబంధం, జన్మ జన్మల అనుబంధమే రాఖీ పండగ, ఎల్లాలు లేని ప్రేమకు వెలకట్టలేని విలువలకు ఇది ఒక చిహ్నం తోబుట్టువులు ఆత్మీయ బంధానికి ప్రతీక రాఖీ పండుగ రక్షా బంధన్ తోబుట్టువులకు పవిత్రమైన పండుగ ప్రతి కష్ట కాలంలో సోదరులు తోడుంటారని విశ్వాసానికి గుర్తే రాఖీ పౌర్ణమి, బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు మాజీ ఎంపిటిసి రేఖ పవన్ ఠాకూర్ స్వగృహంనందు రాఖీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, ఆగస్ట్ 09 (ప్రజా జ్యోతి) :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఏఎస్ఎన్ కన్వెన్షన్ హాల్లో జిల్లేడ్ చౌదరిగూడ గ్రామానికి చెందిన అవిశెట్టి బాలేశ్వరి వెంకటయ్య దంపతుల కూతురు అశ్రిత హరి ప్రకాష్ యాదవ్ వివాహ వేడుకల్లో బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని నూతన వధవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ జన చైతన్య వేదిక యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బోయినీ మహేష్ యాదవ్, పలువురు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే సమస్యల పరిష్కారం

**భారత కమ్యూనిస్టు పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి**

**రాష్ట్ర గిరిజన సమైక్య కార్యదర్శి అంజయ్య నాయక్**

**ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి**




**మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆదివాసీల గిరిజన దినోత్సవ సందర్భంగా బాలాపూర్ మండల సమితి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర గిరిజన సమైక్య కార్యదర్శి అంజయ్య నాయక్ ముఖ్య అతిథిగా ఆహ్వానించడం జరిగింది. బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 70 సంవత్సరాల నుంచి ఆదివాసు గిరిజనుల జీవితాలు మెరుగుపడలేదని ఇప్పటికీ కొన్ని గ్రామాల్లో తండాల్లో బస్సు సౌకర్యం వాటర్ సౌకర్యం విద్యా లేక స్కూల్ లేక చాలామంది కష్టాలతో జీవితాన్ని గడుపుతున్నారని అలాంటి వారికి గిరిజన సంఘాలు ముందుకు వచ్చి వారికి మెరుగైన జీవితాన్ని ఇవ్వాలని ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన నామ మాత్రం పనులు చేసి చేతులు దులుపుకుంటున్నారని గిరిజనుల వెనుక బాటు తనానికి గిరిజనులే కారణమని అందుకు ముఖ్యంగా మీలో ఐక్యమత్యం లేదని మన పిల్లలను చదివించే స్తోమత మనకు లేదని మనమే అధైర్యపడి మన పిల్లల జీవితాలను మనం పాడు చేస్తున్నామని అన్ని కులాల వారు ప్రభుత్వం చే లబ్ధి పొందిన వారు ఉన్నారు కానీ ఆదివాసి గిరిజనుల బిడ్డకు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని ఇలాంటి టైములో ఆదివాసి గిరిజన సంఘాలు ఐక్యమత్యంగా ఉండి పోరాడాలని లేకపోతే మన పిల్లల భవిష్యత్తు అంధకారంలో ఉండిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి బాలాపూర్ మండల సహాయ కార్యదర్శి బాలాపూర్ మండల గిరిజ గిరిజన సమైక్య కార్యదర్శి శత్రు నాయక్, బాలాపూర్ మండల రైతు సంఘ కార్యదర్శి జాజర్ల అంజయ్య, బాలాపూర్ మండల మహిళా కార్యదర్శి బి యాదమ్మ యాదవ్,దత్తు నాయక్,శ్రీను నాయక్ జిల్లాలో కూడా శాఖ కార్యదర్శి పాండు నాయక్ మరియు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసెప్ సీమోన్‌కు ఘన సన్మానం

**విలియమున్ ఆస్తులను అందరూ కాపాడాలి**

**బిషప్‌ను సన్మానిస్తున్న దినకర్**



**తాండూర్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి:-** తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి పరిధిలోని విలియమూన్ పాఠశాల సంస్థ కు చెందిన భూములను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఎంసీఐ బిసెప్ ఎ సీమోన్ తాండూరు క్రైస్తవులకు సూచించారు. తాండూరు పట్టణం విలియమూన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న చర్చిలో తాండూరు డిఎస్ కొత్రీక జనార్ధన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో మెథడిస్ట్ సెంట్రల్ చర్చి లే లీడర్ కార్యవర్గ సభ్యులు, పాస్టర్లు పలు గ్రామాలకు చెందిన సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎబినేజర్, దినకర్,ఏసు దాస్, కిష్టఫర్, ఆనందం, స్వరాజ్, హెచ్ ఆర్ సి లే లీడర్ జోసెఫ్, ట్రెజరర్ రాజు,ఆర్ ఈ బి సభ్యులు జయరాజ్, రత్నం,అంతారం డెలికెట్ నర్సిములు, పాస్టర్ భాస్కర్, యూత్ నాయకులు అంకిత్ అనురాగ్, అంతు అనురాగ్, ఎ సుందర్, పలువురు సంఘస్తులు పాల్గొన్నారు.

## రక్షాబంధన అంటే సోదరి సోదరుల మధ్య అనుబంధాన్ని పెంచేది

**వికారాబాద్ రెసిడెన్సియల్ అంతగిరిపల్లి శివరెడ్డిపేట్ బాలుల హాస్టల్లో వచ్చి రాఖీలు కట్టి సీటు పండ్లు తినపెట్టి తల్లిదండ్రులు అక్క చెల్లెలు పిల్లలు సంతోషపరిచారు**






**మోమిన్ పెట్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి )** రక్షాబంధన్ అంటే సోదరి సోదరుల మధ్య అను బంధాన్ని పెంచేది శనివారం రాఖీ పౌర్ణమి పురస్కరి ంచుకొని తెలంగాణ గురుకులబాలులపాఠశాలలో వికారాబాద్ అనంతగిరి పల్లె శివారెడ్డి హాస్టల్లో రక్షాబంధన్ ఘనంగానిర్వహించుకున్నారు రెండో శనివారం కావడంతో పండగను పురస్కరించుకొని కుటుంబ సభ్యులు అక్క చెల్లెలు వెళ్లి అన్నదమ్ములకు రాఖీలను కట్టారు. శ్రావణమాసంలో రాఖీ పౌర్ణమి రోజున రక్షాబంధన్ ను జరుపుకోవడం, ఆనవాయితీగా వస్తుందన్నారు. రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి సోదరీమణులు వచ్చి అన్నా , తమ్ముళ్లకు, రాఖీలను కట్టి నేను నీకు రక్షగా ఉంటాను , కష్టసుఖాల్లో, కాపాడతానని మాట ఇస్తారు ఈ రాఖీ పండుగ జరుపుకోవడం పూర్వకాలం నుండి రక్షాబంధన్ (, రాఖీ పండుగ సందర్భంగా హాస్టల్ ప్రిన్సిపల్ మేడం కు పేరెంట్స్ తల్లిదండ్రులు మేడం కు కృతజ్ఞతలు తెలిపారు పౌర్ణమి,)ఆనవాయితీగా వస్తుందన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భవ వేడుకలు

### యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించిన డివిఆర్,గోనె ప్రతాప్ రెడ్డి





**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** యువజన కాంగ్రెస్ 65 వ ఆవిర్భవదినోత్సవ వేడుకలను చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్గారి కార్తీక్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహిపాల్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి పాల్గొని యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువజన కాంగ్రెస్ నాయకులకు యువజన కాంగ్రెస్ 65 ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రావడంలో యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీనే యువతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న రోజుల్లో యువజన కాంగ్రెస్ నాయకులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మాజీ జెడ్పిటిసి కాలే శ్రీకాంత్, గుండాల పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి,పాండు యాదవ్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు ధవల్గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, శంకర్, పిఎసిఎస్ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్ రెడ్డి, రావులపల్లి దర్శన్, మైనార్టీ నాయకులు ఎండి ఖదీర్, అల్లాడ మహేందర్ రెడ్డి, యువజన నాయకులు పూలగూరల మహేశ్వర్ రెడ్డి వెంకటేష్ ఆలూరు పైండ్ల ప్రశాంత్ రెడ్డి శ్రీపాల్ యాదవ్ ప్రశాంత్ అనిల్ యాదవ్ మహేందర్ మల్లేష్ చింటూ శ్రీనివాస్ యాదవ్ గణేష్ యాదవ్ వెంకటేష్ మహేందర్ శేఖర్ జాఫర్ నవీన్ గౌడ్ రవి కిరణ్ గౌడ్ మహేందర్ ప్రశాంత్ విజయ్ ఉపేందర్ మహేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసిన పిఎసి చైర్మన్ గాంధీ

### పట్టణ మహిళా సమైక్య అధ్యక్షురాలు మంజుల పిఎసి చైర్మన్ గాంధీ కి రాఖి కట్టారు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి):** మానవ సంబంధాల్లోని పవిత్రమైన సహోదరభావాన్ని అక్కాతమ్ముళ్ల, అన్నాచెల్లెళ్ల అనుబందానికి బలోపేతంచేసే రక్షా బంధన్ (రాఖీ పండుగ) సందర్భంగా కూకట్పల్లి సర్కిల్ పట్టణ మహిళ సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కి,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి కి, మల్లయ్యకి, అంజద్ కు రాఖీ కట్టడం జరిగినది.ఈ సందర్భంగా ఆమెకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆత్మీయ అన్న చెల్లెలకు, అక్క తమ్ముళ్లకు, ప్రజలకు,ఆత్మీయ సోదర సోదరీమణులకు,రక్షా బంధన్ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

## ఆనందోత్సవాలతో రాఖీ సంబరాలు





**తాండూర్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి :-** రాఖి పౌర్ణమిని పురస్కరించుకొని ఎంతోమంది ఆడపడుచులు పుట్టింటికి చేరుకుని అన్నా చెల్లెళ్ల ఆత్మీయ అనురాగాలలో పలకరించుకున్నారు. ఏ ఇంట్లో చుసిన ఆడపడుచుల సందడి కనిపించింది. అన్నలు తమ్ముళ్లకు రాఖీ కట్టిన అక్క చెల్లెలు వారి ఆత్మీయతను చాటుకున్నారు. ఎన్ని పనులు ఉన్నా వదులుకొని ఇద్దరి మధ్య ఉన్న చిన్ననాటి జ్ఞాపకాలను తలుచుకుంటే ఇలాగే కలికాలం ఉండాలంటూ ఆశీస్సులు తీసుకున్నారు. తాండూరు మండలంలోని పలు గ్రామాలలో ఆడపడుచుల ఆనంద సవానికి అవతల్లేకుండా పోయాయి. అంతేకాకుండా దుకాణాలలో కూడా రాఖీలు మిల మిల మెరిసే రంగురంగుల రూపాలతో పాటు బంగారం వర్ణం లా రాఖీలు అందుబాటులో ఉండటంతో దుకాణాలలో సైతం సంగారెడ్డి నెలకుంది. పదిహేను రోజులపాటు ఈ రాఖీ సంబరాలు కొనసాగుతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో బసంతు, సంగీత, దంపతులకు రాఖీలు కట్టిన చెల్లెలు యాదమ్మ, సావిత్రి లకు నూతన వస్త్రాలు బహుకరించి ఆశీస్సులు తీసుకున్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా రక్షాబంధన్



**బషీరాబాద్ ఆగస్టు 9 ప్రజా జ్యోతి**

రక్షాబంధన్ అంటే అన్నా చెల్లెలు మధ్య అను బంధాన్ని పెంచేది రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని బషీరాబాద్ మండలం లో ఘనంగా రక్షాబంధన్ నిర్వహించుకున్నారు శనివారం పండగ సందర్భంగా సొంత ఊర్లకు చేరుకొని ఇంటిలో కుటుంబ సభ్యులతో కళకళలాడుతున్నది , జీవన్గి గ్రామంలో గణపురం సావిత్ర యాదమ్మ ,తమ్మునికి శివకు, ఆలేటియాదమ్మ చెల్లెలు నర్సింహులు, సాగర్ కు రాఖికట్టి స్వీట్స్ తినిపిచ్చి అక్క చెల్లెల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా ఘనంగా రాఖీ పండుగ నిర్వహించుకున్నారు ఒకరికి ఒకరు ఆపీయతంగా పలకరించుకొని, అన్నాతమ్ములకు రాఖీలు కట్టి నేను నీకు రక్షగా ఉంటానని కష్టసుఖాల్లో కంటికి రెప్పలాగా చూసుకుంటానని అన్నలు తమ్ముళ్లు చెల్లెకు అక్కలకు మాటివ్వడం జరుగుతుంది. అక్క చెల్లెలు స్వీట్లు తినిపించి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



## శిల్పారామంలో కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు





**శేరిలింగంపల్లి, ఆగస్టు 09 (ప్రజాజ్యోతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ డివిజన్ పరిధిలోనీ శిల్పారామం లో రాఖి పండుగ పురస్కరించుకొని యంపీ థియేటర్ లో సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి.కృతి నృత్య అకాడమీ డాక్టర్ రోజని వల్లభనేని శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో వినాయక కౌతం, పుష్పాంజలి, చంద్రచూడా, చరణములే నమ్మితి,ఆత్మ రామ, బృందావనస్నానం,కల్యాణ రామ,శివతాండవం, రామాయణ శబ్దం,ధనశ్రీ తిల్లాన అంశాలను కంతి, అను,వేదం,అక్షద,రజ్వీ,సుకన్య, ఆధ్య, రితిక, మహాశ్రీ,గుణ తస్మితా లు ప్రదర్శించి మెప్పించారు.రామ నాటక నికేతన్ గురువు మంజుల రామస్వామి శిష్య బృందం భరత నాట్య ప్రదర్శన లో కుండల పై దీపాలతో వసుదైక కుటుంబం,శివస్తోత్రం, నటనమాడినారు, గోపిక మాధవం అంశాలను వరేణ్య,స్మితిక, వర్ణిక, సాన్విత,అనుష్క, ఆకృతి, వర్ష,రెబెక్కా,వంశిక, శరణ్య,సహస్ర,సంధ్య,తనుశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆవిరబావ దినోత్సవ వేడుకలు



**ఘట్ కేసర్, జులై 10 (ప్రజా జ్యోతి)** పోచారం మున్సిపాలిటీలో యువజన కాంగ్రెస్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకిటి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మేడ్చల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రుక్వర్దన్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి హాజరు కాగా యూత్ కాంగ్రెస్ జెండాను ఆయన ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినయ్, మధు, రాము, అక్షయ్, ఆవుల మధు, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడి నివాసంలో రాఖీ పండుగ వేడుకలు



**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి)** రాఖీ పౌర్ణమి పండగ సందర్భంగా119డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి నివాసంలో రాఖీపౌర్ణమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఓల్డ్ బోయినిపల్లి సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా లష్కర్ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని జంటనగరాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఆయన మాట్లాడుతు అన్నా చెల్లెల అనుబంధానికి ప్రతిక అయిన రాఖీపౌర్ణమి పండుగనాడు అక్క చెల్లెలు కట్టే రాఖి ఎంతో రక్షణగా ఉంటుందని అన్నారు.అక్క చెల్లెల సుఖసంతోషాలే మన అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు.

# విలియమూన్ స్కూల్ సంస్థ ఆస్తులు

# ఎవరి సొత్తు కాదు

**పెద్దలు సంపాదించిన ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉంది**

**ఏడాదిలోపు ప్రాంగణానికి గోడ నిర్మిస్తాం**

**కావాలని భూములను ఆక్రమించడానికి ప్రయత్నిస్తే ఊరుకోం**

**తాండూర్ సెంట్రల్ చర్చి పరిధిలోని క్రైస్తవులు కలిసికట్టుగా ఉండాలి**

**ఎంసీఐ బిసెఫ్ రెవ, ఎ సిమోన్**



**తాండూర్ ఆగస్టు 9ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణములోని విలియ మూన్ పాఠశాల ఆస్తులు ఎవరి సొత్తు కాదని అట్టి ఆస్తులు సంస్థకు చెందినవిగా ఎంసీఐ బిసెప్ రెవ ఏ సీమోన్ క్రైస్తవ సమాజానికి సూచించారు. శనివారం రోజు వికారాబాద్లో జరిగిన పర్యటనకు హాజరైన ఆయన తాండూర్ పట్టణంలోని విలియం



స్కూల్ ప్రాంగణంలోని సర్వేనెంబర్ 61 62 కు సంబంధించిన భూములను హైదరాబాద్ రీజినల్ కాన్ఫరెన్స్ ట్రెజరర్ రాజు, లే లీడర్ జోసెఫ్, ఆర్ఈబి సభ్యులు, తాండూరు డిఎస్ కోట్రిక జనార్ధన్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటి పెద్దలు సంపాదించిన విలియా మూన్ పాఠశాల సంస్థ భూమిని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. దేవుడి భూమిపై రాద్ధాంతం చేస్తే ఎవ్వరు బాగుపడరని హెచ్చరించారు. మన సంస్థ ఆస్తికి రక్షణ వలయంగా మనముం డాలని పిలుపునిచ్చారు. భూమి చుట్టు రాతి కట్టడంతో ప్రహరీ నిర్మించాలని దానికి భాగస్వామ్యంగా ఒక్కొక్కరు 10 అడుగుల చొప్పున ప్రహరీ నిర్మాణం కోసం దాతలుగా బాధ్యతలు తీసుకున్నందుకు ముందుకు రావాలన్నారు. తాండూర్ జిల్లా లోని చర్చిలా భాగస్వామ్యంతో వచ్చి ఏడాది నాటికి విలియా మూన్ పాఠశాల ప్రాంగణానికి గోడ నిర్మాణం పూర్తి కావాలన్నారు. హైదరాబాద్ రీజినల్ పరిధిలో గల 9 జిల్లాలు తన పరిధిలో ఉన్నాయని బిషప్ సీమోన్ సూచించారు. స్థలం ఖాళీగా ఉంటే ఇలానే జరుగుతుంది. ఇట్టి భూమికి ప్రహరీ నిర్మించి అందమైన వనంగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. మనతో దేవుడున్నాడు ఇక ఎవ్వరి స్వంత నిర్ణయాలు సాగనివ్వమని చెప్పారు. అంతేకాకుండా నాకోసం ఎలాంటి వ్యతిరేక ఆలోచన చేయొద్దు తన కాల పరిమితిలోపే అన్ని ఆస్తులకు హద్దులు నిర్మించి తీరుతానని చెప్పారు. సంఘానికి మంచి ఆలోచన విధానం ఉండాలి.

అర్ధ రాత్రి అయినా నే వస్తా నాతో మీరుండాలి తాండూర్ మనది ఎవ్వరు అడ్డుకున్న సహించమని పేర్కొన్నారు.విలియ మూన్ పాఠశాల సంస్థకు చెందిన ఆస్తులను కాపాడేందుకు సుప్రీంకోర్టు కైనా వెళ్తామని హెచ్చరించారు. ఎవరు మా ఆస్తులను ఆక్రమించు కోవ డానికి ప్రయత్నించిన ఊరుకోబో మని హెచ్చరించారు. మా సంస్థకు చెందిన భూమి హద్దుల ప్రకారం ప్రహరీ గోడ నిర్మించేందుకు చర్యలు చేపడతామని సూచిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్సి కార్యవర్గ సభ్యులు జయరాజ్, రత్నం, తాండూరు సెంట్రల్ చర్చి కార్యవర్గ కమిటీ సభ్యులు, సెంట్రల్ చర్చి సంఘ పెద్దలు క్రిస్టఫర్, మేతరి ఆనందం, లే లీడర్ ఏసుదాస్, దాస్,పాస్టర్లు, వివిధ గ్రామాలకు చెందిన సంఘస్తులు ఉన్నారు.

## నూతనంగా 5 బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**పరిగి, ఆగష్టు 09 (ప్రజాజ్యోతి) :** పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు, అధికారులు, ఆర్టీసీ సిబ్బందితో కలిసి శనివారం పరిగి బస్టాండులో ఐదు కొత్త ఆర్టీసీ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు.పరిగి హైదరాబాద్ రూట్: 3 నూతన ఎక్స్‌ప్రెస్ బస్సులు, పరిగి మహబూబ్ నగర్ రూట్: 2 నూతన పల్లెవెలుగు (ఆర్డినరీ) బస్సులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం, సుఖమయమని అన్నారు. కొత్త బస్సుల ప్రారంభం ద్వారా ప్రయాణ సౌకర్యం పెరిగి, విద్యార్థులు, ఉద్యోగులు,

గ్రామీణ ప్రజలకు రాకపోకలు మరింత సులభం అవుతాయని తెలిపారు.

ప్రజలందరూ ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలని కోరారు.

# గిరిజన హక్కులను భంగం కలిగించిన
# వారి భరతం పడతాం

**మాజీ మంత్రి ఎం, పి, రవీందర్ నాయక్**



**ఘట్ కేసరి జులై 10 (ప్రజా జ్యోతి)** రాజ్యాంగంలో గిరిజన హక్కులను చట్టాలను భంగం కలిగిస్తున్న వారిపై పోరాడుతామని, రాజ్యాంగంలో గిరిజనుల అభివృద్ధికై ప్రత్యేకమైన హక్కులు చట్టాలు పొందపరచడం జరిగిందని గిరిజనుల జీవనస్థితిగతులను మెరుగుపరచడానికి ఐక్యరాజ్యసమితి ఆగస్టు 9 ని ప్రపంచ గిరిజన దినోత్సవం గా పేర్కొనడం జరిగిందని మాజీ మంత్రి పార్లమెంట్ సభ్యులు రవీందర్ నాయక్ మండిపడ్డారు,పోచారం మున్సిపాలిటీ కోరాముల పరిధిలో ని లక్ష్మి నగర్ లో ప్రపంచ గిరిజన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు, కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా హాజరై న ఎం, పి మాట్లాడుతూభారతదేశంలో గిరిజన సంస్కృతి కి ప్రత్యేకత ఉందన్నారు,గిరిజన లంబాడి భాషను ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలన్నారు, గిరిజనులపై వివక్షతను నివారించడంలో ప్రభుత్వాలు విఫలమ య్యాయన్నారు,సనాతన ధర్మం కాపాడడంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని సేవాలాల్ మహారాజ్ వారసులుగా బంజారాల ధర్మం కాపాడడంలో కృషి చేస్తామని సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి మాణిక్ పవర్ మహారాజ్ అన్నారు,గిరిజనుల ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నాయక్ మాట్లాడుతూ గిరిజన హక్కుల పరిరక్షణ కోసం గిరిజనులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ గిరిజనులకు అన్యాయం జరిగితే గిరిజనులకు అండగా నిలుస్తామని పీకల నాయక్ అన్నారు,

అఖిల భారత బంజారా సేవ సంగ్ కార్య అధ్యక్షుడు జగన్ నాయక్ మాట్లాడుతూ గిరిజనులకు కేటాయించిన హక్కులను కాపాడడంలో మేము అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు,సేవాలాల్ మహారాజ్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ అండ్ గిరిజన సంక్షేమ సంఘం సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవం పోచారం మున్సిపాలిటీ లో గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శంకర్ నాయక్ మరియు సేవాలాల్ మహారాజ్ సేవా ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీ ఆధ్వర్య ంలో నిర్వహించారు, కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి, ఆదివాసి కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలవేసి బంజారా హక్కుల కొరకు బంజారా జాతి ఐకమత్యంగా ఉండాలని వారికి రావాల్సిన హక్కులను మా పూర్వీకుల పేర్ల మీద ఉన్న ఆస్తులు భూములు మాకు రావాలని సందర్భంగా అన్నారు,




ఈ కార్యక్రమంలో జగన్ పీకల నాయక్ మాణిక్ పవర్ బాబా సేవాలాల్ మహారాజ్ ఆధ్యాత్మిక పీఠాధిపతి వజ్ర హాస్పిటల్ ఎండి ప్రకాష్ కళాకారులు బంజారా గాయకుడు మురళి నాయక్ గులీబాయి సుగుణ స్వప్న సరోజ కాలనీవాసులు భీమానాయక్ వెంకన్న నాయక్ కిషన్ నాయక్ భీమ్ సింగ్ నాయక్ శివా నాయక్ సురేష్ నాయక్ చంటి నాయక్ ఓయూ జెసి అధ్యక్షులు చంటి గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ సురేష్ నాయక్ గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయక్ భాగ్య నాయక్ సాలమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి

**మీర్పేట్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి**




**మహేశ్వరం,ఆగస్టు 09,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకులు గోవిందుల అశోక్ సంధ్యా దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వారి ఇంటి వద్ద జరిగిన శుభ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి మీర్పేట్ బిజెపి అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు కోదూరు సోమేశ్వర్, మాజీ ప్రజాప్రతినిధులు ఏ భీమ్ రాజు, భచనమోని నరసింహ యాదవ్, మల్లికార్జున్, ఆకుల రాజు యాదవ్, కోట్ల గోపాల్, పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. పిలవగానే వచ్చి తన కూతురుని ఆశీర్వదించినందుకు అశోక్ దంపతులు అందరికీ ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బెల్టు షాపులు బంద్ చేయాలని ఉత్తరాస్ పల్లి గ్రామస్తుల తీర్మానం



**షాబాద్ ఆగష్టు 09(ప్రజా జ్యోతి)** కొందుర్గ్ మండలం ఉత్తరాస్ పల్లి గ్రామంలో బెల్టు షాపులు మూసివేయాలని గ్రామస్తులు తీర్మానించారు. గ్రామానికి చెందిన నాయకులు శనివారం పంచాయతీ కార్యాలయ ఆవరణలో సమావేశమై అందరి సమక్షంలో ఈ తీర్మానం చేశారు. బెల్ట్ షాపుల నుండి మద్యం అమ్మితే అమ్మిన వారికి రూ. 10 లక్షలు జరిమానా 20 చెప్పు దెబ్బలు విధించనున్నట్లు చెప్పారు. మద్యం అమ్మడం చూసి పట్టుకున్నా, సమాచారం ఇచ్చినా వారికి రూ.10 వేలు బహుమతిగా అందిస్తామన్నారు ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ మద్యం విచ్చలవిడిగా బెల్టు షాపుల్లో లభిస్తుండడంతో స్థానిక యువకులు మద్యానికి బానిసల వుతున్నట్లు తెలిపారు. పలువురు రోగాలు, ప్రమాదాల భారిన పడుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అందరి ఆకాంక్ష మేరకు బెల్డ్ షాపుల మూసివేత నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత మరియు నాయకులు పాల్గొన్నారు..

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం


**పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ**

**ఇందిరమ్మ ఇంటి పనులను ప్రారంభించిన చింపుల**



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు చింపుల సత్యనా రాయణ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో ఇందిరమ్మ లబ్ధిదారున్ని ఇంటి నిర్మాణ పనులను పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యుడు సత్యనారాయణ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదవాని సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తున్నామన్నారు. పదేళ్లలో కెసిఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు నిర్మించి ఇవ్వలేదని రేషన్ కార్డులు ఇవ్వలేదని గుర్తు చేశారు. కానీ రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే రైతులకు రుణమాఫీ, 200 ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా నిధులు, ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇలా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందని అన్నారు. సొంతింటి నిర్మాణం కొరకు ఐదు లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చంద్రయ్య, కరికే శ్రీనివాస్, చింపుల మల్ రెడ్డి, మైపాల్, కరికే సత్యనారాయణ,, పెద్ద గొల్ల శీను, శ్రీశైలం, రవీందర్ రెడ్డి, చంటి, శ్రీనివాస్, అండాలు, రమేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించిన అక్షర



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అల్లవాడ అనుబంధ గ్రామమైన జాలగూడ కు చెందిన అక్షర వ్యవసాయ శాస్త్రంలో అమెరికాలోని ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకుంది. అతెల్లి రవీందర్ రెడ్డి, అనిత దంపతుల కుమార్తె అక్షర పదో తరగతి వరకు చేవెళ్లలోని సత్యసాయి గ్రామర్ హైస్కూల్లో చదువు కుంది. హైదరాబాదులో ఇంటర్ పూర్తి చేసి రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పాలెం వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ అగ్రికల్చర్ చేసింది. ఉన్నత విద్యను అభ్యసించాలన్న ఉద్దేశంతో మాస్టర్ చేసేందుకు అమెరికాలోని లూథియానా యూనివర్సిటీలో చేరింది. అక్కడ అగ్రికల్చర్ ఎమ్మెస్ పూర్తి చేసుకుని ఫ్లోరిడా యూనివర్సిటీలో పిహెచ్డిలో చేరిన యువతి దాదాపు నాలుగేళ్లు కష్టపడి డాక్టరేట్ సాధించింది. ఫ్లోరిడా యూనివర్సిటీ నుంచి వ్యవసాయ శాస్త్రంలో డాక్టరేట్ సాధించడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక

**కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగష్టు 09 (ప్రజా జ్యోతి)** రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక అని మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ భారతీయ జనతా పార్టీ మహిళా సోదరీమణులు మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు రాఖీ కట్టి వారి ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోదరీ సోదరీమణుల మధ్య ఉన్న బంధం చాలా ప్రత్యేకమైనది అన్నారు. ఆ బంధం వారిని జీవితాంతం కలిపి ఉంచుతుం దన్నారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా అభిమానం, ప్రేమతో రాఖీలు కట్టిన సోదరీమణులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీక, ఇలాంటి పండుగను అందరూ ప్రేమ, అభిమానాలతో జరుపుకోవాలని అన్నారు. ప్రజలందరికీ మరొకసారి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## కష్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి

# ఆదర్శంగా నిలవాలి

**కారం దోష రాజు గారి కారం దోశ టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన**

**బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్**







**మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా జ్యోతి)**కష్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించి ఆదర్శంగా నిలవాలని బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ కార్పొరేషన్ లో మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన కారం దోష (రాజు గారి కారం దోశ ) టిఫిన్ సెంటర్ ఓపెనింగ్ కు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర బిజెపి నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెనింగ్ చేయడం జరిగింది.ఓపెనింగ్ తదనంతరం మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి నివాసంలో రక్షాబంధన్ వేడుకలో ఎంపీ ఈటెల రాజేందర్ కి అందెల శ్రీరాములు యాదవ్ కి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. అదే విధంగా నూతనంగా షాప్ ఓపెన్ చేసిన మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ప్రభుత్వం పట్టించుకోని ఇబ్బందులు పడుతున్న సమయంలో సొంతంగా బిజినెస్ ఏర్పాటు చేసుకొని పదిమందికి సహాయం చేస్తూ మనం కూడా పైకి ఎదగడం యువత అందరూ ఇలాంటి బిజినెస్ చేసుకోవాలని హెూటల్ యజమాని మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు జరిగింది పిలువగానే షాప్ ఓపెనింగ్ వచ్చినందుకు ఎంపీ కి శ్రీరాములు యాదవ్ గారికి మీ బిజెపి కమిటీ భాగ్యనగర్ పార్లమెంటు కమిటీకి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, బిజెపి రాష్ట్ర నాయకులు కొలను శంకర్ రెడ్డి, జంగయ్య యాదవ్, మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కౌడి మహేందర్, కోడూరు సోమేశ్వర్,మీర్పేట్ బిజెపి ప్రధాన కార్యదర్శులు తిరుపతిరెడ్డి,రవి నాయక్,శ్రీనివాస్ లతాశ్రీ, చేవ శ్రావణ్ నీలా రవి నాయక్, స్థూల ప్రభాకర్, వేణుగోపాల్ రెడ్డి, చిల్లంపల్లి రాజశేఖర్,మన్యం రవీందర్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, మల్లికార్జున్ దామోదర్ రెడ్డి ప్రసాద్ కోట్ల గోపాల్ భాస్కర్ అరవింద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో రోడ్డు ప్రమాదం








**బైకును ఢీకొన్న డీసీఎం ఒకరు మృతి**

**రాజేంద్రనగర్, ఆగష్టు 09 (ప్రజా జ్యోతి)** బైకును వెనకాల నుంచి డీసీఎం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తొండుపల్లిలో చోటుచేసుకుంది. శంషా బాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దండుపల్లి గ్రామానికి చెందిన మంచర్ల సిద్ధులు (45) శనివారం తొండపల్లి గ్రామం నుండి శంషాబాద్ కు తన బైక్ హీరో హెూండా బైక్ పై వెళుతుండగా తొండపల్లి బస్టాండ్ వద్ద మృతుడు వెళుతున్న హీరో హెూండా బైక్ ను వెనకాల నుంచి వచ్చిన డీసీఎం వ్యాన్ డ్రైవర్ మృతుడి వాహనాన్ని డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ బలంగా ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న మంచర్ల సిద్ధులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. తన భర్త మృతికి కారణమైన డీసీఎం డ్రైవర్ రంజన్ సింగ్ పై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మృతుడి భార్య మంచర్ల గీత ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం మొత్తం ఉస్మానియాస్పత్రి తరలించారు

## షాబాద్ మండలం మిద్దెనిగూడ గ్రామంలో

# బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక



### రాజ్యాధికారం దిశగా బీసీలు ఏకం కావాలి జాతీయ అధ్యక్షులు వర్క కృష్ణ

**షాబాద్ ఆగస్టు 9(ప్రజా జ్యోతి)** షాబాద్ మండల అధ్యక్షులు దయాకర చారి ఉపాధ్యక్షులు మీరంపల్లి బాల్రాజ్ ఆధ్వర్యంలో మిద్దెనిగూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ఎన్నిక ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీసీ సేన జాతీయ అధ్య క్షులు బర్క కృష్ణ, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్, నూతన కమిటీ అధ్యక్షు లుగా జిట్టే శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా సిద్దాపురం శివకుమార్ ప్రధాన కార్యదర్శిగా ఒగ్గు మల్లేష్ ల ఎన్నిక యువజన కమిటీ అధ్యక్షులుగా చిన్న మౌని రాజేందర్ ఉపాధ్యక్షులుగా సిద్దాపురం నాగేష్ ఎన్నిక,రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మిద్దోని గూడ గ్రామంలో బీసీ సేన గ్రామ కమిటీ ల ఎన్నికకు ముఖ్యఅతిథిగా జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ పాల్గొని ప్రసంగించారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఆర్ కృష్ణన్న గత 45 సంవత్సరాలుగా బీసీల హక్కుల సామాజిక న్యాయం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలు అభివృద్ధి సాధించే విధంగా అలుపెరుగని కృషి చేస్తున్నారన్నారు మండల స్థాయిలో పేద విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశా లలు ఉన్నావంటే అది ఆర్ కృష్ణ అన్న కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు అదే బాటలో బర్క కృష్ణన్న గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి బీసీ సేన కమిటీలు ఏర్పాటు చేసి బీసీలు రాజ్యాధికారం దిశగా పయనించాలని అన్నారు

రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్ అమలు తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వాలన్నారు లేనిపక్షంలో బీసీ సేన నిరసన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరించారు

గ్రామమండల స్థాయి నుంచి జిల్లా రాష్ట్ర స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని అన్నారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలపై చిత్తశుద్ధి ఉంటే చట్టసభల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించే విధంగా ఆర్డినెన్స్ లో మార్పులు చేయాలన్నారు అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు చట్టాలు రూపుదిద్దుకునే చట్టసభల్లో బీసీలు ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు అనంతరం నూతన కమిటీ లను ఎన్నుకొని నియామక పత్రాలను అందజేశారు

ఈ కార్యక్రమంలో షాబాద్ మండల యువజన విభాగ అధ్యక్షులు అజయ్ కుమార్ మాజీ సర్పంచ్ సుదర్శన్ యాదవ్ వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ పి నర్సింలు మాజీ ఎంపీటీసీ బోకుల లింగం మాజీ సర్పంచ్ దామర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ కడుమూరు మహేందర్ తిరుమలాపూర్

గ్రామ కమిటీ అధ్యక్షుడు విట్టల్ మల్లేష్ యువజన అధ్య క్షుడు వెంకటేష్ బీసీ సేన కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్



**చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి):** కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసు ఉండి 5.06.2025 నాటికి కొత్త పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ లాల్ తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు అవసరం లేదన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు రైతు బీమా దరఖాస్తు ఫారం, నామినేషన్ ఫారం పట్టా పాస్బుక్ జిరాక్స్ రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు తీసుకొని పట్టాదారుడు స్వయంగా క్లస్టర్ ఏఈఓ కు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ దరఖాస్తులకు ఆగస్టు 13 చివరి తేదీ అని తెలిపారు. రైతు బీమా పథకం కింద నమోదు చేసుకున్న రైతుల ఆధార్ కార్డు మార్పిడి నామిని మార్పిడి పునరుద్ధరణలు తమ క్లస్టర్ ఏఈఓ వద్ద చేయబడుతుందని ఈ అవకాశం 12వ తేదీ వరకు ఉందన్నారు. వివరాల కొరకు ఏఈఓ స్వాతి 6305920246, రమ్య 6305920243, మౌనిక 6305920248, ప్రతిభ 6305920244, బాల కోటేశ్వర్ 6305920247. నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

# అన్న చెల్లెల అనుబంధమే రాఖీ పండుగ

### మహేశ్వరంలో ఘనంగా రాఖీ పండుగ



**మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా జ్యోతి)** అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీక శనివారం నాడు రాఖీ పండుగ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో రక్షాబంధన్ ఘనంగా నిర్వహించుకున్నారు. అనగానే అన్న చెల్లెల అనుబంధం గుర్తుకు వస్తుంది. మహేశ్వరం నియోజ కవర్గం వాసులు రాఖీ పండుగను ఘనంగా నిర్వహిస్తూ ఆడపడుచులు వారి అన్నలకు తమ్ముళ్లకు రాఖీ కట్టి సంతో షంగా ఉండాలని దీవించారు. రాఖీకి ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకొని ఆనందంతో చెల్లి రాఖీ కట్టగానే సంతోషంలో ఉండిపోయిన కుటుంబ సభ్యులు అన్నా చెల్లెల అనుబంధానికి రాఖీ పండుగ అనుబంధం

# హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దు

### వినూత్న రీతిలో బాలాపూర్ అవగాహన కల్పించిన బాలాపూర్ సిఐ సుధాకర్ పోలీసుల బృందం







**మహేశ్వరం, ఆగస్టు 09,(ప్రజా జ్యోతి)** హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దని బాలాపూర్ సిఐ సుధాకర్ అన్నారు రక్షాబంధన్ కి వైవిధ్యంతో పాటు వినూత్న రీతిలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిఐ కే సుధాకర్ నేతృత్వంలో, మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ పోలీస్స్టేషన్ పరిధిలో గల శివాజీ చౌక్ చౌరస్తా దగ్గర ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శనివారం నాడు రక్షాబంధన్ కారణంగా ఎవరైతే హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడుపుతున్నారో పక్కకు తీసుకొచ్చి వాహన దారులకు తన మహిళ సిబ్బందితో రాఖీలు కట్టించడంతో పాటు మీరు హెల్మెట్ లేకుండా వాహనాలను నడపవద్దని ఏదైనా ప్రమాదం జరుగుతే, మీ కుటుంబం రోడ్డుమీద పడుతుందని దానికి కారణం కర్త, కర్మ, క్రియ మీరే అవుతా రని సిఐ సుధాకర్ హితబోధ చేశారు. ఈ కార్యక్రమానికి బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## మాల అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

**మాల అమరవీరుల సంస్మరణ సభలు ఘనంగా నిర్వహిద్దాం**

**మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్**



చేవెళ్ల ఆగస్టు 09(ప్రజా జ్యోతి): మాల త్యాగాలను స్మరించుకుంటూ మాల అనే వీరుల సహస్మరణ సభలను ఘనంగా నిర్వహించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ పిలుపునిచ్చారు. శనివారం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్ మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 11న మాల అమరవీరుల సంస్మరణ సభలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. 1997 ఆగస్టు 11 సందర్భాన్ని గుర్తుచేస్తూ మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు శ్రీ పి.వి.రావు పిలుపుమేరకు ఆగస్టు 11 ,1997 న హైదరాబాద్ తరలివచ్చిన లక్షలాది మంది మాలలపై అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంకుశత్వంగా జరిపిన పాశవిక దాడిలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ,రెడ్డి సత్యనారాయణ లతో సహా ఉద్యమ క్రమంలో అసువులు బాసిన పి వి రావు తో పాటు అనేక మంది అమరుల త్యాగాలను స్మరించు కోవాలని కోరారు. మాల అమరవీరుల చిందించిన రక్తం సాక్షిగా రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు మాలలకు దూరం చేయాలనుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉధృత పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## ఆగస్టు ఫెస్ట్ 7 సంవత్సరాల తర్వాత

# పునరాగమం

**వ్యవస్థాపకత నుండి సాంకేతికత వైపుగా**

**గూగుల్, మెటా, అమెజాన్ మైక్రోసాఫ్ట్ ఈ సంవత్సరం మాత్రమే కృత్రిమ మేధ డేటా సెంటర్‌లను నిర్మించడం**

**సమిష్టిగా 350 బిలియన్లకు పైగా పెట్టుబడి పెడుతున్నాయి: రమణ గోగుల**




శేరిలింగంపల్లి,ఆగస్టు 09 (ప్రజాజ్యోతి): ఏడు సంవత్సరాల విరామం తర్వాత, భారతదేశంలో స్టార్టప్‌లు, సృష్టికర్తలు, కలలు కనేవారు, ఆవిష్కర్తలు మరియు అంతరాయం కలిగించేవారి అతిపెద్ద వేడుక అయిన ఆగస్టు ఫెస్ట్, హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో గొప్పగా పునరాగమనం జరిగింది.మొదట వ్యవస్థాపకతపై దృష్టి సారించిన ఈ ఉత్సవం ఇప్పుడు టెక్నాలజీపై దృష్టి సారించింది - 2047 నాటికి భారతదేశం 30 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారాలనే ఆకాంక్షలకు అనుగుణంగా,తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మరియు సీఈఓ స్పీడ్ శ్రీ జయేష్ రంజన్, సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక డైరెక్టర్ జె.ఎ . చౌదరిబీ సంగీత స్వరకర్త మరియు వ్యవస్థాపకుడు రమణ గోగులబీ మరియు ఆగస్టు ఫెస్ట్ వ్యవస్థాపకుడు కిరణ్ మావెరిక్ వంటి ప్రముఖులతో కలిసి ఈ ఉత్సవాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జయేష్ రంజన్ మాట్లాడుతూ, భారతదేశం మరియు తెలంగాణ వారి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో పెద్ద ఆలోచనలు మరియు సాంకేతిక అంతరాయం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు.2035 నాటికి రాష్ట్ర జి డి పి ని 1 ట్రిలియన్‌కు 2047 నాటికి 3 ట్రిలియన్‌కు పెంచడం, జాతీయ జి డి పి కి దాని సహకారాన్ని 5% నుండి 10%కి పెంచడం లక్ష్యంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆయన హైలైట్ చేశారు.ఆవిష్కర్తలు, కలలు కనేవారు మరియు నూతన పోకడను ప్రవేశపెట్టేవారు మన ఆర్థిక వ్యవస్థకు పోస్టర్ బాయ్స్" అని ఆయన అన్నారు, ఆగస్టు ఫెస్ట్ వంటి వేదికలు రాష్ట్రం మరియు దేశంలో సాంకేతికత ఆధారిత వృద్ధి భవిష్యత్తును రూపొందించడంలో కీలకమైనవని అన్నారు.

రమణ గోగుల, ప్రపంచ సాంకేతిక దృశ్యాన్ని ప్రతిబింబిస్తూ, కృత్రిమ మేధా యొక్క పెరుగుతున్న ప్రభావం గురించి మాట్లాడారు. "కృత్రిమ మేధా ఇక్కడే ఉంటుంది. పనిని బాగా చేయడానికి ఇది ఒక సాధనం. స్టార్టప్‌లు ఈ తరంగాన్ని అధిగమించడం నేర్చుకోవాలి" అని ఆయన అన్నారు. గూగుల్, మెటా, అమెజాన్ మరియు మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు ఈ సంవత్సరం మాత్రమే కృత్రిమ మేధా డేటా సెంటర్లను నిర్మించడంలో సమిష్టిగా %వి%350 బిలియన్లకు పైగా పెట్టుబడి పెడుతున్నాయని ఆయన గుర్తించారు.సంగారెడ్డికి చెందిన మెకానికల్ ఇంజనీర్ నుండి ఇన్నోవేటర్‌గా మారిన దీపక్ రెడ్డి, రాతి నేల




నుండి రాళ్లను తొలగించే బహుళార్థసాధక హార్వెస్టర్‌ను అభివృద్ధి చేశారు. అతని ఆవిష్కరణ 6000 ఎకరాల బంజరు భూమిని సాగు భూమిగా మార్చింది, దీని ద్వారా ఎకరానికి ₹15,000 అదనపు ఆదాయం వచ్చింది, దీని వలన రైతులకు మొత్తం ₹9 కోట్ల అదనపు ఆదాయం వచ్చింది అని అన్నారు.

## అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 9 (ప్రజాజ్యోతి) అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని మాజీమంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యేకు పలువురు మహిళలు రాఖీలు కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు.

శనివారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్దకు సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు,యువతులు పెద్దఎత్తున చేరుకొని ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.అదేవిధంగా సికింద్రాబాద్ కు చెందిన బ్రహ్మ కుమారీలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. పండుగ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో సోదరులు,సోదరీ మణులతో కోలాహలంగా మారింది.

రక్షా బంధన్ పండగ పురస్కరించుకొని ఎమ్మెల్యేకు ఆయన సోదరుమణులు రాణి,వాణి,లక్ష్మి లు రాఖీ లు కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే సోదరులు తలసాని మహేష్ యాదవ్,ధర్మేందర్ యాదవ్,స్మైలాబ్ యాదవ్ లకు



అదేవిధంగా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్ కు ఆయన సోదరీమణులు శ్వేత,స్వాతి లు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆవులు దొంగిలిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 9 (ప్రజా జ్యోతి) బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆవులు దొంగలిస్తున్న ముగ్గురు వ్యక్తులను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు బోయినపల్లి డిఐ సర్దార్ నాయక్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక బోయినపల్లి మార్కెట్ యార్డు వద్ద రోడ్డు పై ఉన్న జెర్సీ ఆవును వాహనం ద్వారా దొంగలిం చారని వారిని సిసి కెమెరాల ద్వారా గుర్తుంచగా మొహమ్మద్ హస్మత్ ఖురేషి,మహమ్మద్ రఫీక్, మొహమ్మద్ లతో పాటు మరో ముగ్గురు ఉన్నారని తెలిపారు. ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ జరిపి కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు డిఐ తెలిపారు.అదేవిదంగా సయ్యద్ రఫీక్ ఉద్దీన్, ఎండి ఇయాజ్ ఖురేషి,ఎండి తబ్రేజ్ లు పరారిలో ఉన్నారని తెలిపారు.అరెస్టు అయిన నిందితులపై గతంలో నిజామాబాద్ టూ,త్రీ,ఫోర్ టౌన్ లు ,రెంజల్,చేరియల్,మార్కూక్,సిద్దిపేపేట త్రీ టౌన్,కుకునూర్ పల్లి,అల్లాదుర్గ్,అర్గుపల్లి ,మనోహ రాబాద్, కొమురవెల్లి, కొండాపూర్, ఘనపూర్ పోలీస్ స్టేషన్లలో సుమారు 30నుండి 40కేసులు నమోదై ఉన్నాయని అలాంటి వారి వలన సమాజానికి ప్రమాదం అని డిఐ పేర్కొన్నారు.పరారిలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.